# మహిమ

A

అడల్ట్స్ ఓన్లీ కథ!

**వసీమ్**

భార్య దగ్గర లభించని ఆనందం మరొకరి దగ్గర లభిస్తుందా?

అసంతృప్తి నరకం.

సంతృప్తి స్వర్గం.

ఆ రెంటికీ నిలయం మనిషి అంతరంగం.

★ ★ ★

''ఫైన్!'' ఆనందంగా అని చేతిలోని కాగితాలు టేబుల్‌మీద పడేసి, తృప్తిగా వెనక్కి వాలాడు సత్య. తన మనసులోని భావాన్ని సరిగ్గా తను అనుకున్నట్లే రాయగలిగినందుకు రచయితకు కృతజ్ఞతలు మనసులోనే తెలుపుకుని మనసంతా ఆనందంలో నిండిపోయే సమయంలో...

ఆ క్షణంలోనే ఆ గదిలోకి వచ్చింది మహిమ. అతను తనను చూసే ఆ మాటన్నాడనుకుంది ఆమె. గర్వంతో పెద్దవయ్యాయి కళ్ళు. విరిసీ విరియని చిరునవ్వు అలంకారమైంది ఆమె పెదవులకు.

అప్పుడు సమయం రాత్రి పది కొండు. నగరం క్రమక్రమంగా నిశ్శబ్దంలోకి జారుకుంటోంది. చీకటి దుప్పటికి నక్షత్రాలు కుట్టినట్లుంది ఆకాశం. వెన్నెల స్నేహం వల్ల చల్లబడి మనుషులను వేడెక్కిస్తోంది గాలి.

ఆ గదిలో వున్న మహిమకు సత్యకు అదేమీ తెలీవు. అసలు ఆ గదే ఓ ప్రత్యేక ప్రపంచంలా వుంది. ఆకాశాన్ని కత్తిరించి అక్కడ వుంచినంత విశాలం, హిమాలయాలు అక్కడే ఘనీభవించినంత చల్లదనం, మేఘాలతో అల్లినంత మెత్తని కార్పెట్, గంభీరతను సంతరించుకున్న నిశ్శబ్దం, విదేశీ పరిమళం నిండి మత్తుగా జోగుతున్న గాలీ. ఆ గది, ఆ యిల్లు చూస్తే లక్ష్మి యిక్కడే తాండవిస్తూందా అన్నట్లుంది.

''ఏమిటి ఫైన్ అంటున్నారు'' మత్తుగా అంటూ సత్య ప్రక్కన అతన్ని ఆనుకుంటూ కూర్చుంది మహిమ.

''ఊ'' అంటూ ఆమెకేసి తిరిగాడు సత్య. తనను కమ్మేసిన పరిమళంలో ఉక్కిరిబిక్కిరి అవుతూ. ఆమెను చూశాక తెలిసింది అది ఆమె శరీరాన్ని తాకి రెట్టింపయిన గంధపు సువాసన అని.

''అప్పుడే స్నానం అయిపోయిందా'' అడిగాడు నవ్వుతూ.

''నువ్వు వెయిట్ చేస్తూ వుంటావని'' నవ్వుతూ కొంటెగా అంది.



''ఓ.కె. స్క్రిప్టు చూడు రేపటి సీను ఏమిటంటే'' వివరించబోయాడు సత్య.

''సత్యా'' విసుగు నిండిన స్వరంతో అంది. ఆమె కంఠస్వరంలో విసుగు కూడా సౌకుమార్యాన్ని, అందాన్ని ఆపాదించుకుంది.

''ఏమిటి హిమా'' అడిగాడు.

''ఎప్పుడూ డైలాగులూ, సీన్లూ, స్టార్టు, కట్ యిదేనా?''

చనువుగా అతని భుజం మీదకు ఒరుగుతూ అంది మహిమ.

నగ్నంగా, నాజూకుగా, సున్నితంగా వున్న భుజం మెత్తగా అతని భుజాన్ని తాకింది. శిరోజ పరిమళం అతని నాసికకు సోకింది.

ఆమె కళ్ళలోకి చూశాడు సత్య. మాట్లాడే కళ్ళు, మౌనానికి భాష్యాలు చెప్పే కళ్ళు, విశ్వ రహస్యాలు విప్పే కళ్ళు, వేటాడే కళ్ళు, మనసుతో ఆటాడే కళ్ళు.. ఆ కళ్ళు ఏం కోరుతున్నాయో అతనికి అర్థం కాకపోలేదు.

ఆపాదమస్తకం చూశాడామెను సత్య.

అద్భుతం, అద్వితీయం ఆమె

అందం. తేనెలో ముంచి బంగారు పొడిని అద్దిన శరీరఛాయ. ఆల్చిప్పలు ఆమె కళ్ళను చూసి సిగ్గుపడితే, ఆ సిగ్గు ఆమె బుగ్గలలోకి పాకి ఎర్రనై సౌకుమార్యాన్ని సంపాదించుకుంది. నునుపైన భుజాలు తాజ్‌మహల్‌ను తలపిస్తే, చూపు నిలవక క్రిందికి జారి మేరు పర్వతాల తాకిడికి చెదిరింది. నిమ్మపండు రంగు టూపీస్ నైటీతో ఓవర్‌కోట్ తీసేసి కూర్చోవటం వల్ల అందాలన్నీ దాగీ దాగకుండా వున్నాయి. ప్రత్యూషవేళ మంచు కప్పిన నీలగిరిలా వుంది మహిమ.

అస్పష్టంగా శిఖరాలూ, లోయలూ.

ఇరవై మూడు ఆమె వయసు. రెండేళ్ళ క్రితం పూలమ్ముకుంటున్న ఆమె సత్య ద్వారా సినీ రంగానికి పరిచయం అయింది. అతి తక్కువ కాలంలోనే ఆమె అందరికీ కలలరాణి అయింది. అందరికంటే ఎక్కువ పారితోషికం తీసుకునే స్థాయికి అమాంతం ఎదిగిపోయింది.

సత్యకు ముప్పయి అయిదు. దర్శకుడిగా అతను తీసిన సినిమాలన్నీ విజయవంతం అయ్యాయి. కళను వ్యాపారాన్ని ముడేసి, వెండి తెర మీద వెన్నెల కురిపించి ప్రేక్షకులను సమ్మోహనపరచడంలో సత్యది అందెవేసిన చేయి.

''మహిమా టైం ఎంతయిందో తెలుసా'' బరువుగా అడిగాడు సత్య.

''తెలీదు. నువ్వు ప్రక్కనుంటే కాలాన్నీ ప్రపంచాన్నీ మరచిపోతాను నేను'' ఆరాధనగా అంది అతని మెడ చుట్టూ చేతులు పోనిస్తూ, ఒడిలోకి మరింత ఒదుగుతూ.

''హిమా చెప్పేది వింటావా'' ఆమె చేతులు ప్రక్కకు తొలగిస్తూ అన్నాడు సత్య.

''వింటాను కానీ ఆ సీన్లూ డైలాగులూ తప్ప'' ముద్దుగా మొండిగా అంది.

''మహిమా వృత్తిపట్ల అంకితభావం లేకపోతే ఏకాగ్రత చెదిరిపోతుంది'' బరువుగా అన్నాడు.

''అవును. ఏకాగ్రత చెదరకుండా వుండాలంటే శ్రమ తాలూకు టెన్షన్ నుండి రిలాక్స్ అవ్వాలి'' కొంటెగా అంది.

''కాదనను, అందుకే రేపటి సీన్స్ నువ్వొకసారి చదివేస్తే వెళ్ళిపోతాను''

''వెళ్ళిపోవడం కోసమా వచ్చారు'' బాధగా అంది.

''వచ్చిం తర్వాత వెళ్ళక తప్పదు గదా''

''నన్నిలా ఒంటరిగా వదిలేశా'' రెండు చేతులూ చాచి నిరాశగా అంది.

''అక్కడ నా భార్య ఒంటరిగా వుంటుంది'' పైకి లేస్తూ అన్నాడు. విషాదంగా చూసింది అతని కేసి, అదే ఎప్పుడూ ఆమెకు ఆశ్చర్యం. ఆమె కావాలనుకుంటే కోటీశ్వరులూ, అందగాళ్ళూ ఆమె వాకిలి ముందు పడిగాపులు పడతారు. ఒక్క రాత్రి ఆమె అంగీకరిస్తే లక్షలు ఖర్చు పెడతారు. సత్య పట్ల ఆమెకు కృతజ్ఞత. పావలా పూలు అమ్ముకునే స్థాయి నుంచి పాతిక కోట్ల ఆస్తికి తాను వారసురాలు కావడానికి కారణం అతను. అందుకే అతన్ని కోరుకుంటోంది ఆమె శారీరకంగానే కాదు, మానసికంగా కూడా. అతని సామీప్యంలో మనసు ఆనందంతో నిండిపోతుంది.

కానీ, అతను అందీ అందకుండా ఉన్నాడు.

అతి సమీపంలో వున్నా అద్దంలోని ఆకారంలా ఏ అనుభూతీ యివ్వలేకపోతున్నాడు.

''సత్యా నేనూ... నీ.. భార్యలానే'' అనలేక, అనకుండా వుండలేక మనసు గొంతు నులమలేక గద్గదంగా అంది మహిమ.

ఆమె దగ్గరికి నడిచాడు సత్య. ఆమె కళ్ళల్లోకి చూశాడు. నిస్సందేహంగా గుచ్చుకున్న ఆమె చూపులకు శరీరం విచ్చుకుంటుంది. కోరిక రెచ్చిపోతూంది ఎవరికైనా. ''హిమా ఏమిటీ వెర్రీ, భార్య వేరు, భార్యలాగా అనడం వేరు'' ఆప్యాయంగా ఆమె తల నిమిరాడు.

''స్క్రిప్ట్ చదువుకో'' అని కదలబోయాడు. తీగ ఆధారాన్ని అందుకున్నట్లు అతని చెయ్యి పట్టుకుంది మహిమ.

''ఈ ఇండస్ట్రీలో నన్ను కోరుకోని మగవాడంటూ ఎవ్వరూ లేరు నువ్వు తప్ప. నీకు కోరిక లేదా? నేనే కోరుకున్నాననా'' అడిగింది మహిమ.

ఏం చెప్పాలో మనసునెలా విప్పాలో అర్థం గావడం లేదతనికి. కాదనలేదు. ఔనని అంగీకరించలేదు. ''కోరిక లేక కాదు హిమా. నేను కోరుకునేది నా భార్య అశ్వినిని''

''ఆమె.. ఆమె నాకన్నా అందంగా వుంటుందా'' తనలో తాను కుంచించుకుపోయి అడగలేక అడగలేక అడిగింది హిమ.

''ఔననుకుంటా'' ఆ తరువాత సత్య అక్కడ లేడు.

ఒంటరిగా మిగిలి, శూన్యంగా రగిలి, తిరస్కారం వల్ల కోపం శోకమై, సోఫాలో వాలిపోయింది మహిమ.

## తృష్ణ తీరుతుందా?

**అనీస్ బాజ్మీ కొత్త చిత్రంలో నటించే అవకాశం బిపాసాకి లభించడంతో ఆమె ఆనందానికి అవధులు లేవు. మంచి సెక్సీ హీరోయిన్‌గా ఇపుడిప్పుడే పేరు తెచ్చుకుంటున్న బిపాసాకి ఇదో మంచి అవకాశంగా భావిస్తున్నారు. ఎప్పుడూ వెరైటీ కోరుకునే ఈ భామకి కామెడీ ప్రధానంగా సాగే ఈ చిత్రం ఆ తృష్ణని తీరుస్తుందేమో చూడాలి. ఈ చిత్రంలో ఆమె సల్మాన్‌ఖాన్‌కి జంటగా నటిస్తోంది. సల్మాన్‌తో కలిసి నటిస్తుండడంతో ఆమె గురించి అంతా చర్చించుకుంటున్నారు. ఈ చిత్రంతో పాటు అనిల్‌కపూర్, టాబూలతో కలిసి మరో చిత్రాన్ని నిర్మిస్తున్నాడు బాజ్మీ. బాజ్మీ తన అభిరుచికి తగ్గట్టుగా ఈ చిత్రాన్ని రూపకల్పన చేస్తున్నట్టు సమాచారం. అంటే బిపాసానించి మనం ఇంకా ఏదో ఆశించవచ్చన్నమాట.**



★ ★ ★

ఆ యింటి ఆవరణలోకి అడుగుపెట్టిన మరు క్షణం చాలా ఆనందంగా ఫీలయింది మహిమ. చాలా విశాలమయిన ఆవరణ- మధ్య కుటీరంలా డిజైన్ చేయబడిన చిన్న యిల్లు. చుట్టూ పూల తోట. అందమైన లాన్. తన భవంతికి, ఆ యింటికీ మధ్య వున్న భేదం కొట్టొచ్చినట్లు తెలుస్తోంది. ఆ తోట చూస్తూనే మనసు నిండా తెలియని ప్రశాంతత. తన యింట్లో ధనం తాలూకు గర్వం కనిపిస్తూంది. ఇక్కడ ఆత్మీయతానురాగం ఏదో వినిపిస్తోంది.

''మీరు ఆర్టిస్టు మహిమ కదూ?''

పలకరింపునకు తేరుకుని తలెత్తింది మహిమ.

''అవును'' అంది అప్రయత్నంగా.

''రండి'' యింట్లోకి దారి తీస్తూ పిలిచింది ఆమె. ''సత్య స్టూడియోకి వెళ్ళారు''

చెప్పింది ఆమె మహిమను కూర్చోమని సోఫా చూపిస్తూ.

''నేను వారి శ్రీమతిని చూడాలని వచ్చాను'' యింటిని పరిశీలనగా చూస్తూ అంది మహిమ.

''ఔనా.. చెప్పండి'' ఆమె ఎదురుగా కూర్చుంటూ కొంగుతో చేయి తుడుచుకుని అంది ఆమె.

''అశ్విని అంటే...''

''నేనే'' ప్రశాంతంగా నవ్వి అంది.

ఆశ్చర్యాన్ని పైకి కనపడనీయకుండా ఆమెను ఎగాదిగా చూసింది మహిమ. చాలా సాదాసీదాగా వుంది. మామూలు నూలు చీర కట్టుకుంది. చామన ఛాయ. లావూ సన్నమూ కాని శరీరం. శరీరానికి తగ్గ ఎత్తు. ముఖంలో అలసట. ఇద్దరు పిల్లల తల్లి కావటం వల్ల కాస్త పెరిగిన పొట్ట. నడుం దగ్గర అనుభవం తాలూకు మడతలు. ఏ ప్రత్యేకతా లేదు ఆమెలో. ఈమె కోసమా సత్య తనను కాదనుకుంటున్నది- అనుకుంది మనసులో మహిమ.

పనిమనిషి ఇద్దరికీ కాఫీలు అందించింది.

''చెప్పండి'' తిరిగి అంది అశ్విని నవ్వుతూ. ఆ నవ్వులో ఏదో ప్రశాంతత.

''రాత్రి సత్య లేటుగా వచ్చారు కదూ!'' అంది మహిమ.

ఆమె అడుగుతోందో చెబుతోందో అర్థం కానట్లు చూసింది అశ్విని. ''పని వుంటే దాదాపు ప్రతి రాత్రి ఆయన ఆలస్యంగానే వస్తారు'' ఆ విషయం తనకు కొత్త కాదన్నట్లు చెప్పింది.

''కావచ్చు. కానీ రాత్రి సత్య ఎక్కడున్నారో మీకు తెలుసా?'' ఓరగా చూస్తూ అడిగింది మహిమ.

''తెలుసు''

క్షణం పాటు కలవరపడింది మహిమ. అంత మహానటి అయివుండీ ఆ కలవరపాటును దాచుకోలేకపోయింది.

''అర్ధరాత్రి వరకూ ఆయన నా యింట్లో వున్న విషయం మీకు తెలుసా'' నమ్మలేక అడిగింది ఆశ్చర్యంగా మహిమ.

''తెలుసు'' ప్రశాంతంగా చల్లగా చెప్పింది అశ్విని.

''ఏం జరిగిందో కూడా తెలుసా''

''ఊ'' అంది అశ్విని చిన్నగా నవ్వి. అంతా తనకు స్పష్టంగా తెలుసు అన్న అర్థంలో.

ఆ క్షణం అక్కడ నుండి మాయమవగలిగితే ఎంత బావుండు అనుకుంది మహిమ.

తల ఎత్తి అశ్విని మొహంలోకి చూడడానికి చాలా కష్టం అనిపించింది ఆమెకు. శిక్ష వేయబోయిన వ్యక్తి శిక్షింపబడిన పరిస్థితి.

''ఏ విషయమైనా సరే ఆయన నాకు చెబుతారు. మా యిద్దరి మధ్యా ఏ రహస్యాలూ లేవు'' అంతరంగ వివరణ యిస్తున్నట్లు మెల్లగా చెప్పింది అశ్విని.

భర్తపట్ల ఆమెకున్న నమ్మకానికి ఆశ్చర్యం వేసింది మహిమకు. ఆనందమూ కలిగింది. ఎంతటి అవగాహన అనుకుంది.

''నిజంగానా'' ఆశ్చర్యంగా అడిగింది మహిమ.

''ఊ... ఆయన యింతవరకూ నాతో అబద్ధం చెప్పలేదంటే మీరు నమ్మకపోవచ్చు''

''మీకు జలసీగా లేదా'' చాలాసేపటి తర్వాత అడిగింది మహిమ.

''ఎందుకు'' నిజాయితీ అశ్విని కంఠంలో.

''మరో స్త్రీ సత్యను కోరుకున్నందుకు''

హాయిగా నవ్వింది అశ్విని. 'నీవు అమాయకురాలివి' అన్నట్లు నవ్వింది.

''సత్యలాంటి వ్యక్తిని ఏ స్త్రీ అయినా కోరుకుంటుంది మహిమా'' తెల్లబోయింది మహిమ.

''కానీ సత్య కోరుకుంటాడని నేననుకోను'' తిరిగి అంది అశ్విని ఎంతో నమ్మకంగా దృఢంగా.

''ఎందుకని?'' మహిమ ఆశ్చర్యం.

''ఆయనకు నేనంటే వున్న అభిమానం, ప్రేమ''

''ఒకవేళ ఏదో ఓ బలహీన క్షణంలో కోరుకుంటే''

''ఆ విషయం కూడా నాతో చెప్పేంత నిజాయితీ అతనిలో వుంది''

''నేనడిగింది నిజాయితీ గురించి కాదు, మీరేం చేస్తారు అని''


సరిగ్గా దొరికావు అన్నట్లు అడిగింది మహిమ.

''ఏమో అలాంటి స్థితి నాకు రాదు అని నా నమ్మకం. కొన్ని పరిస్థితుల్లో మనం ఎలా ప్రవర్తిస్తాం అని ఊహించుకోవడం కష్టం ఆ పరిస్థితి నిజంగా ఎదురైతే తప్ప'' నిట్టూరుస్తూ చెప్పింది అశ్విని.

భర్త పట్ల, భర్త ప్రేమ పట్ల ఆమెకు వున్న నమ్మకానికి లోలోపల ఎంతో పొంగిపోయింది మహిమ. తనకు, ఆమెకు మధ్య వున్న భేదం లీలగా తెలుస్తోంది. పైకి

## ఆరోగ్యమే సంపద

**కొంతమందికి కోట్లు సంపాదించినా సంతృప్తి కనిపించదు. అయితే షారూఖ్‌ఖాన్ మాత్రం తానెంతో ధనవంతుడ్ని అని మురిసిపోతున్నాడు. ఎందుకంటే తనకు, తన భార్యకున్న ఆరోగ్య సమస్యలనించి బయటపడ్డ షారూఖ్ ఆరోగ్యానికి మించిన సంపదలేదంటున్నాడు. 'చల్తే చల్తే'సినిమాకి మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. ఆ సినిమా నాకు మంచి సంతృప్తినిచ్చింది. 'ఢిల్లీలో విలాసవంతమైన భవనాలు, ఆస్తుల్ని సమకూర్చుకున్నట్టు వార్తలొస్తున్నాయి అంటే అలాంటి వార్తల్ని నేనూ విన్నాను. అయితే నేను డబ్బుకన్నా ఆరోగ్యానికి, సంతృప్తికే ప్రాధాన్యతనిస్తాను' అని చెబుతున్నాడు ఎస్సార్కె.**



లేచింది మహిమ వెళ్ళడానికి.

★ ★ ★

లంచ్ బ్రేక్.

ఓ గంట పైగా విరామం అందరికీ. నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ తలో మూల సర్దుకున్నారు భోజనాలకు. రచయితతో మాట్లాడుతున్నాడు సత్య. ''సార్ మేడం పిలుస్తున్నారు''

సత్య దగ్గరికి వచ్చి చెప్పాడు అసిస్టెంట్ డైరెక్టర్.

మహిమ ఉన్న ఎయిర్ కండిషన్డ్ రూమ్‌లోకి అడుగుపెట్టాడు సత్య. అతను రావడంతో అంతవరకు అక్కడ వున్న టచప్ చేసే అమ్మాయి బయటికి వెళ్ళింది.

సత్య, మహిమ యిద్దరే మిగిలారు. జాకెట్టు, లంగా మాత్రం ధరించి వుంది మహిమ. ఎదపై ఓ పల్చని టవల్ వేసుకుంది. ఆమె వెనుక పెద్ద అద్దం ఉండడం వల్ల వీపు, మెడ కూడా కనిపిస్తున్నాయి, ''ఏం హిమా'' అడిగాడు సత్య.

''ఉదయం నీ భార్యను చూశాను''

''ఊ'' అన్నాడు నవ్వి.

''ఆమె నాకన్నా అందంగా ఉంటుందనుకున్నాను'' నవ్వు దాచుకుంటూ అతని కళ్ళలోకి చూస్తూ అంది మహిమ.

''హిమా అందం చూసే కళ్ళను బట్టి వుంటుంది''

''కాదనను కానీ నాకేం తక్కువ'' కాస్త కోపం ఆ స్వరంలో.

''తక్కువ ఎక్కువల గురించి నేను మాట్లాడడం లేదు. అయినా హిమా నీకిదేం పిచ్చి'' తేలిగ్గా అన్నాడు సత్య.

''నీ పిచ్చి. నీకన్నీ యివ్వాలన్న పిచ్చి. ఎక్కడో మారుమూల ఏమీ లేకుండా పడివున్న నన్ను తీర్చి దిద్ది ఇంత దాన్ని చేసినందుకు కృతజ్ఞతగా ఏమివ్వాలో అర్థం కాని పిచ్చి, నేను నేనుగా నీలో కలిసిపోయిన పిచ్చి. ప్రతి వెధవా నా శరీరం కోరుకుంటూ వుంటే, నాకన్నీ యిచ్చిన నువ్వు ఏమీ అడగడం లేదే అన్న పిచ్చి'' ఆవేశంగా అంది మహిమ తట్టుకోలేనట్లు. అది ఏ.సి. రూమ్ కావడం వల్ల ఆ మాటలు బయటికి వినిపించే అవకాశం లేదు. వినిపించినా ఆ సమయంలో ఆమె అది పట్టించుకునేది కాదేమో.

కొన్ని క్షణాలు ఏమీ మాట్లాడలేదు సత్య. గాఢంగా నిట్టూర్చి- ''హిమా నువ్వంటే నాకిష్టం. అదీ ఓ స్నేహితురాలిగా, ఓ మంచి ఆర్టిస్టుగా. ఇక జీవితాన్ని పంచుకున్న వ్యక్తిగా నాకు నా భార్యంటే చాలా యిష్టం. చాలా ప్రేమ. నేను అమితంగా ప్రేమించేది నా భార్యాపిల్లలని. నా దృష్టిలో నా భార్య అందరికన్నా అందంగా వుంటుంది. ఆమె దగ్గర లభించే సుఖం, ఆనందం మరొకరి దగ్గర లభించదని నా నమ్మకం. నా భార్యకూ అంతే. నేనంటే అంతులేని నమ్మకం. దాన్ని ఏరోజూ పోగొట్టుకోకూడదని నా ప్రయత్నం. అసలు ప్రపంచంలో నా భార్యకన్నా అందమైన వారు లేరు అని మగవాడు, అదే విధంగా స్త్రీ అనుకుంటే ప్రతి సంసారం స్వర్గం అవుతుంది. ఇద్దరి మధ్యా అనురాగం, పరస్పర నమ్మకం వుండాలి. అది సడలిపోకుండా యిద్దరూ కాపాడుకోవాలి'' బరువుగా, నెమ్మదిగా చెప్పాడు సత్య.

కళ్ళార్పడం కూడా మరచి అతనికేసి చూస్తూండిపోయింది మహిమ. అతను తాను ఊహించినదానికన్నా ఎత్తుకు ఎదిగిపోతున్నట్లు అనిపిస్తోంది. అతనే కావాలనిపిస్తోంది. లేచి సోఫాలో అతని ప్రక్కన కూర్చుంది.

''సత్యా, పోని ఒక్క రాత్రి నాతో ఉండు'' ఆరాధనగా ఆశగా అంది.

''సారీ హిమా! నీకోసం నీ మీద అభిమానంతో ఒప్పుకున్నా నాకు ఏ ఆనందమూ వుండదు. అలాగే నీకు కూడా''

''ఎందుకు'' ఏడుపు తన్నుకు వస్తుండగా అడిగింది.


''లక్షల మంది ప్రేక్షకులు దాదాపు నగ్నంగా చూసిన నీ శరీరంలో నాకు ఏ ప్రత్యేకతా అనిపించదు. కనీసం నిన్ను మనసారా ముద్దుపెట్టుకోలేను. ఈ పెదవుల్ని ఎందరు ఎంగిలి చేశారో అన్న ఆలోచన అన్ని కోరికల్ని చంపేస్తుంది. మనసు అంగీకరించనప్పుడు శరీరం సహకరించదు. ఇద్దరికీ ఏ ఆనందమూ వుండదు. శృంగార శిఖరాలు చూడడానికి ఇద్దరి మధ్యా అంతులేని అనురాగం, అంతులేని కోరిక వుండాలి'' చాలా స్పష్టంగా నిదానంగా చెప్పాడు.

శిలలా కూర్చుండిపోయింది మహిమ. అతను ఎంత బలంగా కాదంటున్నాడో అంతకంటే బలంగా అతనే కావాలనిపిస్తోంది ఆమెకు. అతనిలోని ప్రత్యేకత అర్థమైంది. అలాంటి వాడు తనకు దక్కలేదే అన్న బాధ. అతను తన మిత్రుడన్న ఆనందం. ఒకేసారి నవ్వూ, ఏడుపూ మహిమలో.

''మహీ నా మాట విని ఓ మంచి మనిషిని పెళ్ళి చేసుకో. గడచినదాన్ని వదిలేసి భవిష్యత్తులో జీవితాన్ని నిజాయితీగా గడుపు'' ఆప్యాయంగా ఆమె భుజం తట్టి కదిలాడు సత్య.

ఆ మరునాడే తనకు వివాహం అయినట్లు ప్రకటించింది మహిమ అందరికీ.

అయితే భర్త ఎవరనిగాని, అతని పేరుగానీ ప్రకటించలేదు మహిమ. ☆



## యానాకి నచ్చేవి

**మోడల్ యానాగుప్తా ఇప్పుడు వార్తల్లో వ్యక్తిగా మారిపోయింది. మంచి సెక్సీ తారగా పేరు తెచ్చుకోవాలని ఉవ్విళ్ళూరుతున్న యానా ఈమధ్య తనకి ఎలాంటి మగాడు నచ్చుతాడో నింపాదిగా సెలవిచ్చింది. 'మోడలింగ్ రంగం నుంచి వచ్చిన తనకు మంచి పర్సనాలిటీ ఉన్న మగాటంటే ఇష్టం. అంతే కాదు మగాడిలో నేను ఎక్కువగా కోరుకునేది నిజాయితీ, ఆత్మవిశ్వాసం, మంచి మనస్సే'అంటోంది. 'మగాడంటే అచ్చం ఇలాగే ఉండాలి'అనిపించాలని చెప్పే యానా తన మనసుకి నచ్చే మగాడికోసం తీవ్రంగా అన్వేషిస్తోంది. ఆమె కోరుకునే లక్షణాలున్న పురుపుంగవులు ఎక్కడైనా ఉంటే ట్రై చేసుకోవచ్చు. అన్నట్టు కత్రినా వెదొలగిన పాత్రలో నటించే ఛాన్స్ కొట్టేసింది యానా. సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాణమవుతున్న ఈ చిత్రానికి విజయభాస్కర్ దర్శకత్వం వహిస్తున్నారు.**